రోడ్డుపై బైఠాయించిన డబుల్ బెడ్రూం లబ్ధిదారులు

రోడ్డెక్కిన 'డబుల్' లబ్ధిదారులు

- వెంటనే కేటాయించిన ఇండ్లు అప్పగించాలని డిమాండ్

పెద్దపల్లి, మార్చి14: పెద్దపల్లిలో డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. కేటాయించిన ఇండ్లను తమకు వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, అధికారంలో వచ్చిన తర్వాత 'పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తం. ఇందిరమ్మ రాజ్యం తెస్తం' అని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, పేదోడి సొంతంటి కలను కలగానే మార్చే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో చందపల్లి, కునారం రోడ్‌లో 484 రెండు పడకల గదుల ఇండ్లు నిర్మించి రిజర్వేషన్ ప్రాతిపదికన లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పేరిట కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి, ఎంపికైన డబుల్ బెడ్రూం లబ్ధిదారులకు ఎగనామం పెట్టే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. రెక్కాడితే గానీ డొక్క నిండని పరిస్థితి మాదని, కిరాయి కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఈ నెల 11న కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తే మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గడువు ముగిసినా ఇండ్లు అప్పగించకపోవడంతో కలెక్టర్‌ను కలువడానికి వస్తే కలెక్టర్ లేరని అకారులు చెబుతున్నారని వాపోయారు. మా గోడు చెప్పుకుందామంటే ఇటు ఎమ్మెల్యే కలుస్తలేడు.. అటు కలెక్టర్ కలుస్తులేడని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తారా? ఇవ్వరా? అనేది స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకొని ఎస్ఐ లక్ష్మణ్‌రావు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోగా, డబుల్ బెడ్రూం ఇండ్ల తాళాలు ఇచ్చే దాకా రాస్తారోకో విరమించేది లేదని భీష్మించారు. దీంతో ఎమ్మెల్యే విజయరమణారావు, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్‌కు ఎస్ఐ లక్ష్మణ్ రావు ఫోన్ చేసి లబ్ధిదారులతో మాట్లాడించారు. నాలుగు రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు రాస్తారోకో విరమించారు.

గుండారం రిజర్వాయర్ నీటి విడుదలపై ఘర్షణ

కమాన్‌పూర్, మార్చి 14: గుండారం శివారులోని రిజర్వాయర్ వద్ద గురువారం ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. మంథని, ముత్తారం,రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లోని సుమారు 30 వేల ఆయకట్టు భూములకు సాగునీరు అందించే గుండారం జలాశయంలో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల నీటి మట్టం పూర్తిగా అడుగంటింది. మూడు రోజుల క్రితం రిజర్వాయర్ డెడ్ స్టోరేజీ దాకా వచ్చింది. 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాంగం ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా గుండారం రిజర్వాయర్‌లోకి నీటిని మళ్లించారు. ఈ నీటిని దిగువ ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే క్రమంలో గురువారం నీటిని విడుదల చేసేందుకు అధికారులు రాగా, గుండారం గ్రామ రైతులు అడ్డుచెప్పారు. రిజర్వాయర్‌ను పూర్తిగా నింపిన తర్వాతే నీటిని విడుదల చేయడానికి అంగీకరిస్తామని స్పష్టం చేశారు. ఇప్పుడున్న నీటిని కిందకు తరలిస్తే తమ భూములకు నీరు ఎలా ఇస్తారని నిలదీశారు. ఇరిగేషన్ డీఈ రవీందర్ ఫీటున్నర నీటిని మాత్రమే దిగువ ప్రాంతాలకు వదులుతున్నామని హామీ ఇవ్వడంతో రైతులు అంగీకరించారు. అంతకు మించి ఒక్క బొట్టు కూడా కిందకు వదిలినా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం తీవ్రరూపం దాల్చడంతో రైతులు కోరిన మేరకు అధికారులు ఫీటున్నర మట్టం వరకు మాత్రమే దిగువకు నీటిని వదిలి వెళ్లిపోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.

అవకతవకలకు తావివ్వొద్దు

- మార్కెట్‌కు ఆదాయం వచ్చేలా అద్దె నిర్ణయించాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్ : శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కే రవీందర్‌రావు

పెద్దపల్లి, మార్చి14: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో నిర్మించిన దుకాణాల కేటాయింపులో ఎలాంటి అవకతవకలకు తావివ్వొద్దని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అధికారులకు సూచించారు. మార్కెట్‌కు ఆదాయం వచ్చేలా నూతన దుకాణాలకు అద్దె నిర్ణయించాలని ఆదేశించారు. సూచించారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో రూ. 2. 10 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన దుకాణ భవన సముదాయాన్ని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్తగా నిర్మించిన దుకాణాలకు ఓపెన్ టెండర్ ద్వారా అద్దె నిర్ణయించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎంవో ప్రవీణ్‌రెడ్డి, ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజు పృథ్వీరాజ్, ప్రజాప్రతినిధులు నాయకులు బండారి రామ్మూర్తి, నూగిళ్ల మల్లయ్య, అమ్రేశ్, ఎస్ పరమేశ్వర్, శ్రీకాంత్, సాంబిరెడ్డి, పెగడ రమేశ్ యాదవ్, గుండేటి ఐలయ్య, శంకర్ నాయక్, రాజేందర్,మస్రత్, గుజ్జల కుమార్, రమేశ్ పాల్గొన్నారు.

గ్రామాల లింకు రోడ్లకు ప్రాధాన్యం

ఓదెల, మార్చి 14: గ్రామాలను కలిపే లింకు రోడ్లకు ప్రాధాన్యమివ్వనున్నట్లు ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. మండలంలోని నాంపాని పల్లి నుంచి కాల్వశ్రీరాంపూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామాన్ని కలిపే బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. డీఎంఎఫ్‌టీ నిధులు రూ.3కోట్లతో తారు రోడ్డు వేయనున్నట్లు వెల్లడించారు. గ్రామాలకు లింకు రోడ్లు ఉంటేనే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. గ్రామాల్లో మట్టి రోడ్లు లేకుండా అన్ని అంతర్గత రోడ్లు సీసీగా మారుస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకాదేవి, కాల్వ శ్రీరాంపూర్ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, పొత్కపల్లి విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, బైరి రవిగౌడ్, మునీర్, గుండేటి ఐలయ్యయాదవ్, ఆరెల్లి రమేశ్ గౌడ్, ఢిల్లీ శంకర్, గంగిశెట్టి ప్రభాకర్, నిమ్మానాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాజీపడేది లేదు

సుల్తానాబాద్, మార్చి 14 : సుల్తానాబాద్ నుంచి తరలిన ప్రభుత్వ కార్యాలయాలను తిరిగి తీసుకురావడంతో పాటు పట్టణాభివృద్ధిలో ఎక్కడా రాజీపడేది లేదని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేడ్కర్ చౌరస్తా నుంచి గట్టెపల్లి రోడ్డు వరకు డీఎంఎఫ్‌టీ నిధులు రూ. 2.70 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 2,3 వార్డుల్లో రూ. 25 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం చేయనున్నామన్నారు. పట్టణంలో కేడీసీసీ బ్యాంక్ భవన నిర్మాణానికి నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, జడ్పీటీసీ మినుపాల స్వరూపప్రకాశ్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, దేవరనేని మోహన్ రావు, గడ్డం మహిపాల్‌రెడ్డి, కొట వీణా రాజమల్లారెడ్డి, జూపెల్లి సందీప్‌రావు, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, డీసీ శ్రీమాల, జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణరావు, పింగిలి రమేశ్, సీఈవో బూరుగు సంతోష్ కుమార్, కమిషనర్ కట్ల వేణుమాధవ్, నాయకులు అంతటి అన్నయ్యగౌడ్, సాయిరి మహేందర్, ముస్త్యాల రవీందర్, కందుకూరి ప్రకాశ్ రావు, వేగోళం అబ్బయ్యగౌడ్, చిలుక సతీశ్, కుమార్ కిశోర్ తదితరులున్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

పెద్దపల్లిరూరల్, మార్చి 14: మండలంలోని కాపులపల్లి, కనగర్తి, పెద్దకల్వల, పెద్దబొంకూర్, కొత్తపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు నిర్వహణ బాధ్యతలు

పెద్దపల్లి, మార్చి14: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి నుంచి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీసీలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, పాఠశాలల్లో చేపట్టాల్సిన కనీస సదుపాయాల పనులకు వెంటనే పరిపాలన అనుమతులు జారీ చేస్తామని, కమిటీలు, ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేస్తూ పనులు క్షేత్రస్థాయిలో వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫాం అందించడం కోసం ఇప్పటికే కొలతలు తీసుకున్నామని, స్వశక్తి మహిళా సంఘాలకు బాధ్యత అప్పగిస్తామని తెలిపారు. వీసీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర టైలరింగ్‌లో ప్రావీణ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వెంటనే ఆర్డర్ స్లీప్ చేయాలన్నారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న టాయిలెట్ల పునరుద్ధరణ, బాలికలకు అదనపు టా యిలెట్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యం కల్పించడం, విద్యుత్ వంటి పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. డీఈవో డీ మాధవి, సీపీవో గంపా రవీందర్, మైనింగ్ ఏడీ సాయినాథ్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నాగలైశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ సమావేశం

గోదావరిఖని, మార్చి 14: రామగుండం నియోజకవర్గం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు రామగుండంలోని ఎంఎం గార్డెన్‌లో నిర్వహించనున్న సమావేశానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరవుతాని, 12 గంటలకు బసంత్‌నగర్ జీఎం గార్డెన్‌లో, సాయంత్రం 5 గంటలకు తిలక్‌నగర్‌లో ఫైవింక్లయిన్ పట్టణ పరిధి నాయకులతో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

డిప్యూటేషన్ రద్దు చేయాలి

రామగిరి మార్చి 14 : పన్నూర్ పంచాయతీ కార్యాలయానికి కొత్తగా డిప్యూటేషన్‌పై నియమితులైన సెక్రటరీ సరిత నియమాకాన్ని రద్దు చేయాలని ఎంపీటీసీ-2 కొప్పుల గణపతి పటేల్ జిల్లా అదనపు కలెక్టర్‌కు గురువారం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సరిత స్వగ్రామం కూడా పన్నూర్ కావడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. వెంటనే ఆమె డిప్యూటేషన్ రద్దు చేసి జీపీకి మరొకరిని నియమించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★KNR సుభాష్‌నగర్‌లోని పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (డిగ్రీ & కంప్యూటర్ నాలెడ్జ్), ఫార్మాసిస్ట్, డిఫార్మసీ/బీఫార్మసీ, నర్సింగ్ స్టాఫ్ (ANM/GNM) కావలెను. స్వయంగా సంప్రదించగలరు.
NTK-317415

CHANGE OF NAME

★I, SYED MISBHA UDDIN, R/o. 7-3-29, Kashmeergadda, Karimnagar, TS, have Changed My Name as SYED MISBAH UDDIN, S/o. Syed Moizuddin.
NT-328406

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కార్పొరేషన్ల ఏర్పాటుపై సంబురాలు

ముత్తారం : సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కోల్‌సిటీ/ముత్తారం/సుల్తానాబాద్,మార్చి 14: పద్మ శాలీ, వైశ్య కార్పొరేషన్ల ఏర్పాటుపై ఆయా సంఘాల నాయకులు గోదావరిఖని, ముత్తారం, సుల్తానాబాద్‌లో గురువారం సంబురాలు జరిపారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా, ముత్తారం, సుల్తానాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజ్‌ఠాకూర్, సీహెచ్ విజయరమణారావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో ఆయా సంఘాల నాయకులు రాయమల్లు, సిరిపురం మాణిక్యం, లింగమూర్తి, సిరిమల్ల జయరాములు, రాజేశ్, పోపా అధ్యక్షుడు వడ్డెపల్లి దినేశ్, ఆర్ఎస్ మూర్తి, మహిళా విభాగం అధ్యక్షురాలు మాటే టి మౌనిక, మాటేటి సతీశ్, వేణు, గండేటి శంకర్, రమేశ్, సత్యం, ఆడెపు రాజమౌళి, రవి, ఆర్యవైశ్య సంఘం ముత్తారం మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్, నాయకులు అనంతుల సంతోష్, ఆరగొండ సమ్మయ్య కోటగిరి శ్రీనివాస్, ఎల్లంకి సత్యనారాయణ, మల్యాల హనుమయ్య, మల్యాల వెంకట్రా జం, ఎల్లంకి సుమన్, కట్కూరి రవీందర్ నగునూరి మల్లికార్జున్, ఎల్లంకి రాజు, ఎల్లం కి వెంకటరమణ, కుక్కడపు సత్యనారాయణ, కోటగిరి మారుతి, అంజి ప్రసాద్, కజ్జం రమణయ్య, కొమురవెల్లి రా మ్మూర్తి, కొమురవెల్లి భాస్కర్, పల్ల శ్రీనివాస్, ఎల్లంకి రాజన్న, కాసం రామన్న, అనుగం వెంకటరాజం, అల్లంకి లింగ మూర్తి, పల్ల కిషన్, పల్ల సుధాకర్, అల్లంకి ఆనందం, అల్లం కి సత్యనారాయణ, అల్లంకి అరుణ్, హరీశ్ పాల్గొన్నారు.

సీఅండ్ఎండీని కలిసిన బీసీ ఉద్యోగులు

యైటింక్లయిన్ కాలనీ మార్చి 14: సింగరేణి సంస్థలో పని చేస్తున్న బీసీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు సీఅండ్ఎండీ బలరాంను గురువారం కలిశారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సీఅండ్ఎండీనీ కలిసి బీసీ లైజన్ ఆఫీసర్ నియమానికి సహకరించినందుకు ఆయను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థలో బీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించి పరిష్కరించాలని కోరారు. సీఅండ్ఎండీని కలిసిన వారు వ్యవస్థాపక అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్, ఆర్జీ-1,2 అధ్యక్షులు మధు కుమా ర్, దీటి చంద్రమౌళి, కార్యదర్శి చంద్రశేఖర్, వంగల విజయమోహన్ పాల్గొన్నారు.

బీఎల్వో సూపర్‌వైజర్లతో అదనపు కలెక్టర్ సమీక్ష

జ్యోతినగర్, మార్చి 14: రామగుండం నియోజకవర్గంలోని బీఎల్వో, సూపర్ వైజర్లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ గురువారం ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదు మార్పులు, చేర్పులు, బదిలీ, బీఎల్వోల ఇంటింటా సర్వే, ఓటరు కార్డుల పంపిణీ, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో రామగుండం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశమయారు. రామగుండం మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, డిప్యూటీ తామశీల్దార్ విజయ్, తిరుపతి తదితరులు ఉన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

పెద్దపల్లి, మార్చి14: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దాసరి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 14 వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగాయని పేర్కొన్నారు. జిల్లాలో 24 కేం ద్రాల్లో పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

ఆలయం వార్షికోత్సవం

రామగిరి, మార్చి 14: సెంటినరీకాలనీలోని షిర్డీ సాయిబాబా మందిరంలో 17వ సప్తదశ వార్షికోత్సవాన్ని స్థానాచార్యులు గోవర్ధనగిరి వేణు మనోహర్ చార్యులు, పూజారి శ్యాంసుందర్ ఆచార్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నగర సంకీర్తన, అభిషేకం, హోమంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఆర్జీ-3 ఎస్ ఓటూ జీఎం రఘుపతి, ఆలయ కమిటీ చైర్మన్ వనమా రామచంద్రరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గంట వెంకటరమణారెడ్డి, ఆలయ కార్యదర్శి ముప్పిడి రవీందర్, ఆలయ వైస్ ప్రెసిడెంట్ కాటం సత్యం, తుల సీరాం, విశ్వేశ్వర్ భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో కిడ్నీడే

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 14: గోదావరిఖని ప్రభుత్వ దవాఖానాలో గురువారం వరల్డ్ కిడ్నీ డేను నిర్వహించారు. దవాఖాన సూపరింటెండెంట్ దయాల్ కేక్‌కట్ చేసి చేశారు. ఇక్కడ డయాలసీస్ రోగుల ఇన్‌చార్జి రవీందర్, టెక్నీషియన్లు భూలక్ష్మీ, ఆమని, స్రవంతి, పవన్, వినయ్, హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

అపజయాలే విజయానికి సోపానాలు

డ్యాన్స్‌చేస్తున్న మహిళలు

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 14 : అపజయాలే..విజయానికి సోపానాలని ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, ఆర్జీ-2 సేవా సమితి అధ్యక్షురాలు మాలతి అన్నారు. స్థానిక కమ్యూనిటీ హాలులో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకొని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధించగలమన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మిక కుటుంబాల మహిళల కోసం చేపడుతున్న వృత్తి విద్యా కోర్సులు ఎంతో బాగున్నాయన్నారు. ఇందులో ప్రతి మహిళ తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆర్థికంగా నిలదొక్కువాలని సూచించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రధానం చేశారు.ఆనంతరం మహిళలు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్, డీజీఎం(ప) జీ. రాజేంద్రప్రసాద్, డీవైపీఎం ఎన్ వేణుగోపాల్, సేవా కోఆర్డినేటర్ దేవారెడ్డి, సేవా సభ్యులు, సేవా ఫ్యాకల్టీలు తదితరులు పాల్గొన్నారు.

వేసవి జాగ్రత్తలపై అవగాహన

గోదావరిఖని, మార్చి 14: సింగరేణి ఆర్జీ-1 జీడీకే-2వ గనిపై వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గురువారం ఆరోగ్య అధికారి డాక్టర్ సుమన్ ఉద్యోగులకు కిడ్నీల సంరక్షణ చర్యలు, వేసవి జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, తాజా కూరగాయాలు, బీన్స్ తీసుకోవాలని, ఉప్పు, కొవ్వు పదార్థాలు తక్కువగా తీసుకోవాలని, ధూమ, మద్యపానానికి దూరంగా ఉండాలని ప్రతి రోజు అవసరమైనంత మోతాదులో 8 గంటలు నిద్రించాలని సూచించారు. కార్యక్రమంలో గని మేనేజర్ మాధవరావు, రక్షణాధికారి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ రామస్వామి తదితరులున్నారు.

విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

పెద్దపల్లి టౌన్, మార్చి 14: పట్టణంలోని కమాన్ రోడ్‌లో నివాసం ఉండే గాదం శ్రీనివాస్ (48) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి చనిపోయాడు. పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీనివాస్ ఇంటి పనులు చేస్తున్న క్రమంలో పైప్‌లను రెండో అంతస్తు నుంచి పైకి లేపుతుండగా 11 కేవీ వైర్లకు తగిలి మంటలు చెలరేగాయి, పైప్ పట్టుకున్న శ్రీనివాస్‌కు కరెంట్ షాక్ తగలడంతో మృతి చెందాడు. శ్రీనివాస్ పదేళ్లుగా ఇంట్లో ఒక్కడే ఉంటూ రోజువారీగా కూలీ పనులకు వెళ్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరూ పిల్లలు ఉన్నారు. అయితే పదేళ్లుగా భార్య భర్తలు వేరుగా ఉంటున్నట్లు తెలిసింది. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

క్షేత్ర సందర్శన

జూలపల్లి, మార్చి 14:జూలపల్లిలోని వ్యవసాయ క్షేత్రాలను పెద్దపల్లి మండల రైతులు గురువాం సందర్శించారు. మెండె మల్లేశం సాగు చేస్తున్న కూరగాయల తోటలను గతనె 24న కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ పరిశీలించారు. ఈ క్రమంలో కలెక్టర్ ఆదేశాలతో అధికారులు, రైతులు ఇక్కడికి వచ్చారు. దొండ, క్యాబేజీ, కాలీఫ్లవర్, దొండ, బెండ, టమాట, బీర, సోర, వంకాయ తోటల సాగు విధానం, పెట్టుబడులు, లాభాలు, పంటల సమగ్ర సస్యరక్షణ చర్యలు, ఎరువుల వినియోగం, పంట మార్పిడి గురించి అడిగి తెల్సుకున్నారు. కార్యక్రమంలో జూలపల్లి, పెద్దపల్లి ఏవోలు ప్రత్యూష, అలివేణి, ఏఈవోలు పాల్గొన్నారు.

సైన్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

కాల్వశ్రీరాంపూర్, మార్చి14: విద్యార్థులు సైన్స్‌పై అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి అన్నారు. పెగడపల్లిలో సరస్వతీ విద్యాలయంలో గురువారం సైన్స్‌ఫేయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్స్ తిలకించారు. విద్యార్థి దశనుంచే సైన్స్‌పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇక్కడ కరస్పాండెంట్ సబ్బాని ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

'నమస్తే' కథనానికి స్పందన

హాస్పిటల్‌ను సందర్శించిన డీఎంహెచ్‌వో

వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా వైద్యాధికారి

ముత్తారం, మార్చి 14: 'ప్రభుత్వ వైద్యశాలలో అరకొర వసతులు' శీర్షికన ఇటీవల నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ స్పందించారు. గురువారం ముత్తారం వైద్యశాలను సందర్శించారు. హాస్పిటల్‌లోని సమస్యలను వైద్యాధికారి అమరేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థలో ఉన్న కిటికీలు, దర్వాజలు, తలుపులు, ప్రహరీ, వాటర్ ప్యూరీఫైర్, బాత్‌రూంలను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. ఇక్కడ హెల్త్ సూపర్‌వైజర్లు వీరేశం, శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మారెడ్డిపల్లిలో ఎండిన పంటల పరిశీలన

రైతు మహిపాల్ రెడ్డి పొలాన్ని పరిశీలిస్తున్న ఏఈవో సతీశ్

ధర్మారం,మార్చి 14: మండలంలోని బొమ్మారెడ్డిపల్లిలో ఎండిన పంటలను ఏఈవో ప్రశాంత్ పరిశీలించారు. గురువారం 'బొమ్మారెడ్డిపల్లికి సాగునీటి గోస' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. ఏఈఓ ప్రశాంత్